RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
శుక్రవారం । 12 । జూన్ । 2026

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ,టీపీసీసీ జనరల్ సెక్రటరీ సీతారాములు

పాల్వంచ (తెలంగాణ వాణి)

పాల్వంచ మండలం సీతానగర్ కాలనీ హెచ్ కన్వెన్షన్ హాల్‌లో గురువారం జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులను ప్రముఖులు ఆశీర్వదించారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మేనల్లుడు రాజ్ కుమార్, ప్రమీలల వివాహానికి పలువురు రాజకీయ, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.వివాహ వేడుకల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగాసీతారాములు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, కొత్తగూడెం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ లలిత కుమారి హాజరయ్యారు.1వ డివిజన్ కార్పొరేటర్ సుగుణా రెడ్డి, 2వ డివిజన్ కార్పొరేటర్ భవిత, 5వ డివిజన్ కార్పొరేటర్ సరిత, 8వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ బీఎస్ రావు, 45వ డివిజన్ కార్పొరేటర్ దంతెబోయిన నరేష్ పాల్గొన్నారు. సింగభూపాలం సర్పంచ్ కిన్నెర వెంకన్న, ప్రశాంత్ నగర్ సర్పంచ్ లైలా, ఏన్కూర్ మండల మాజీ అధ్యక్షుడు నరేందర్, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామలక్ష్మణ్, యువ నాయకులు వీర్ల కిరణ్, రొడ్డ మధుబాబు, పెద్దిని శంతన్ కుమార్, మురారి అనిల్, వంశీ కృష్ణ, పవన్ రెడ్డి, సాయిచంద్ తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏఎండిఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల

కొత్తగూడెం జూన్ 11 (తెలంగాణ వాణి)

మహిళల అభ్యున్నతి కోసం, వారి ఆర్థిక భాగోగుల కోసం ఎంతగానో కృషి చేస్తూ, వారికి అండగా ఉంటున్న ఆదిల్ ఆధ్వర్యంలో నిర్వహింస్తున్న ఏఎండిఆర్ ఫౌండేషన్ సేవలు ఎంతో ప్రశంసనీయమని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర కళాశాలలో మహిళల కోసం ఉచితంగా నిర్వహిస్తున్న బ్యూటీషియన్ కోర్సు ప్రారంభ కార్యక్రమంలో కొత్వాల మాట్లాడుతూ మహిళల సాధికారిత కోసం స్వచ్ఛంద సంస్థలు ముందడుగు వేయాలన్నారు. ఆదిల్ సామాజిక దృక్పథం ఉన్న సేవకుడని, పేద ప్రజల కోసం ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ పాలక వర్గం, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, రామచంద్ర కళాశాల అధ్యాపకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యా హక్కు చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

ఎస్కే షాహిద్, వరక అజిత్

కొత్తగూడెం, జూన్ 11 (తెలంగాణ వాణి) జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో సాగుతున్న అధిక ఫీజుల దోపిడీని తక్షణమే అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏడీఈఓ శ్యామ్ ప్రసాద్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే షాహిద్, వరక అజిత్ మాట్లాడుతూ...జిల్లాలోని ప్రైవేట్ యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుండి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నాయని మండిపడ్డారు. ముందస్తు అడ్మిషన్ల పేరుతో దందా సాగిస్తున్న కార్పొరేట్ స్కూళ్లపై విద్యాశాఖ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పాఠశాలల్లోనే పాఠ్య పుస్తకాలు, టై, బెల్ట్, యూనిఫాం, షూలను అధిక ధరలకు విక్రయిస్తూ విద్యను పూర్తి వ్యాపారంగా మార్చేశారని ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమని, ఇక్కడి పేద, మధ్యతరగతి తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపడం సరికాదన్నారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి యథేచ్ఛగా సాగుతున్న విద్యా వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని, విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు ఇనపల్లి పవన్ సాయి, మాణిక్యాల వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు కొరిమి సంజయ్, సంఘం నాయకులు కళ్యాణ్, నవీన్, మహేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ వ్యవహారంలో యువతి అదృశ్యం.. కేసు నమోదు

జమ్మికుంట:జూన్ 11 (తెలంగాణ వాణి)

ప్రేమ వ్యవహారం నేపథ్యంలో ఓ యువతి అదృశ్యమైన ఘటన జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గంధ్రపల్లి గ్రామానికి చెందిన గుంటి అయిలయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అయిలయ్య చిన్న కుమార్తె గుంటి మమత (30) డిగ్రీ విద్య పూర్తిచేసి ఇంటి వద్దే ఉంటోంది. ఆమెకు పలుమార్లు వివాహ సంబంధాలు తీసుకొచ్చినప్పటికీ తనకు ఇష్టం లేదని తిరస్కరించేది. ఈ క్రమంలో తండ్రి ప్రశ్నించగా మంచిర్యాల ప్రాంతానికి చెందిన రవికుమార్‌ను ప్రేమిస్తున్నట్లు తెలిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.జూన్ 11 తెల్లవారుజామున కుటుంబ సభ్యులందరూ నిద్రలో ఉండగా మమత ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం బంధువులు, స్నేహితులు మరియు తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. మమత రవికుమార్ వద్దకు వెళ్లి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు యువతి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యువతి ఎత్తు సుమారు 5.4 అడుగులు, చామనఛాయ రంగు కలిగి ఉండగా, ఇంటి నుంచి వెళ్లే సమయంలో ఎరుపు రంగు టీ-షర్ట్, నైట్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు, కేసుపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

సిఇఐఆర్ సాయంతో పోగొట్టుకున్న మొబైల్ రికవరీ

బాధితుడికి అప్పగించిన జమ్మికుంట పోలీసులు

జమ్మికుంట: జూన్ 11 (తెలంగాణ వాణి)

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గుర్తించి బాధితుడికి తిరిగి అందజేసి జమ్మికుంట పోలీసులు తమ చొరవను చాటుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి వాడకు చెందిన లింగాల రమేష్ తన మొబైల్ ఫోన్‌ను అనుకోకుండా పోగొట్టుకోవడంతో స్థానిక పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసును నమోదు చేసి కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఇఐ ఆర్) పోర్టల్ ద్వారా ఫోన్‌ను ట్రాక్ చేశారు. సాంకేతిక ఆధారాలతో మొబైల్ ఆచూకీని గుర్తించి రికవరీ చేసిన అనంతరం బాధితుడికి అప్పగించారు. తనకు విలువైన మొబైల్ తిరిగి లభించడంతో లింగాల రమేష్ ఆనందం వ్యక్తం చేస్తూ జమ్మికుంట పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన సందర్భాల్లో బాధితులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను బ్లాక్ చేయడంతో పాటు వాటి ఆచూకీని గుర్తించి రికవరీ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.